## రాష్ట్రవార్తలు

Comments 0 Recommend 1 Views 325

# సంప్రదాయేతర ఇంధనరంగంలో..
# ఆంధ్రప్రదేశ్ వాసికి పురస్కారం




కేంద్ర సంప్రదాయేతర ఇంధనవనరుల శాఖ కార్యదర్శి
ఉపేంద్ర త్రిపాఠి నుంచి అవార్డ్ అందుకుంటున్న తిరుమలశెట్టి హరినారాయణ

ఈనాడు, హైదరాబాద్: గుజరాత్ ఇంధన పరిశోధన, నిర్వహణ సంస్థ సంచాలకుడిగా పనిచేస్తున్న తెలుగు వ్యక్తి తిరుమలశెట్టి హరినారాయణకు సంప్రదాయేతర ఇంధనరంగంలో ప్రతిభ పురస్కారం దక్కింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన కేంద్ర సంప్రదాయేతర ఇంధనవనరుల శాఖ కార్యదర్శి ఉపేంద్ర త్రిపాఠి నుంచి 'ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఫౌండేషన్ గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డ్-2014' అందుకున్నారు. ఈ ఫౌండేషన్ ఇటీవల ఢిల్లీలో '5వ ప్రపంచ సంప్రదాయేతర ఇంధన సాంకేతిక సమారోహం-ప్రదర్శన' నిర్వహించింది. 'సంప్రదాయేతర ఇంధనం-సామర్థ్యం: సుస్థిర సాధికారత' అన్న ఇతివృత్తంతో నిర్వహించిన ఈ సభలో... భూతాపం, సౌర విద్యుత్తురంగాల్లో 35 ఏళ్లుగా హరినారాయణ అందించిన సేవలకు గుర్తింపుగా అవార్డు అందించారు. హరినారాయణ ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు.